**ACT Fibernet multiplies internet speeds**

ACT Fibernet had increased its entry level plan A-Max 410 from 1 Mbps to 2 mbps and is now taking it to a new level of 5 mbps with an exceptional download and upload limits of 60 GB each, making it the only internet package in the market to be offered at such a phenomenal value. Likewise, A-Max 650 has been upgraded to 25Mbps versus its previous offerings of 10Mbps with new upload and download FUP of 100 GB at no extra costs. A-Max 1050 is being upgraded to 60 Mbps from speeds of 40Mbps with new upload and download FUP of 200 GB again at no extra costs.



# మెరుపువేగంతో 'యాక్ట్ ఫైబర్‌నెట్'

**హైదరాబాద్, మార్చి 3:** ఎలాంటి అదనపు వ్యయం లేకుండా ఆరునెలల్లో ఐదురెట్లు ఇంటర్నెట్ వేగాన్ని రెట్టింపుచేసామని యాక్ట్ ఫైబర్‌నెట్ వెల్లడించింది. హైదరాబాద్‌లో మొదటి ఏకైక ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్‌గా కస్టమర్లకు అవసరమైన వేగాన్ని అందిస్తున్నట్లు వెల్లడించింది. భారత్‌లో నాన్ టెల్కో ఇంటర్నెట్ సేవల కంపనీగా ఊడో అతిపెద్ద సంస్థగా అవతరించినయాక్ట్ గత అక్టోబరునుంచే ప్రారంభించింది. ప్రారంభంలో ఎమాక్స్ 410ను వన్ ఎంబిపిఎస్‌నుంచి 2ఎంబిపిఎస్‌కు మెరుగు పరిచింది. ప్రస్తుతం ఐదు ఎంబిపిఎస్ వేగంతో సేవలు అందిస్తున్నదని వివరించారు. డౌన్‌లోడ్, అప్‌లోడ్ ఒక్కోదానికి 60జిబి పరిమితితో అందుబాటులోనికి తెచ్చినట్లు యాక్ట్ వివరించింది. ఎమాక్స్ 650ద్వారా 10 ఎంబిపిఎస్‌నుంచి 25 ఎంబిపిఎస్‌వరకూ వృద్ధిచేయడంతోపాటు అదనపు ఖర్చులేకుండా ఎఫ్‌యుపిని 100 జిబికి డౌన్‌లోడ్ అప్‌లోడ్‌లలో అందిస్తున్నట్లు వివరించింది. సంస్థ సిఇఒ బాల మల్లాదిమాట్లాడుతూ కస్టమర్లకు అసాధారణ వేగం డౌన్‌లోడ్‌లను అందుబాటులోనికి తెస్తూ మరింతగా వినియోగదారులకు చేరువ కాగలిగామని అన్నారు. కొత్త స్కీంలలో హెచ్‌డి, 4కె చలనచిత్రాల డౌన్ లోడ్‌కు కేవలం సెకన్ల వ్యవధిలోనే పూర్తిచేసుకోవచ్చున్నారు.